క్లుప్తంగా

రేపు కవి సమ్మేళనం

మాచర్ల: క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు ఒరుగంటి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలుగు వారి సంవత్సరాదిని ఉగాది పండుగగా చేస్తారన్నారు. ఈ కవి సమ్మేళనంకు కవులు, రచయితలు 30 మంది విచ్చేయనున్నట్లు పేర్కొన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, సెక్రటరీ పందిరి నరసింహారావు, ట్రెజరర్ చుండూరు సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ బచ్చు రాజ్ కుమార్ తదితరులున్నారు.

సాయుధ బలగాలతో పోలీస్ కవాతు



మాచవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఎస్‌కే అమీనుద్దీన్ తెలిపారు. మండలంలోని పిన్నెల్లి, తురకపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్ సాయుధ బలగాలతో శుక్రవారం పోలీస్ కవాతు నిర్వహించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో ప్రత్యేక పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ ప్రత్యేక బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మాచర్ల రూరల్: గ్రామ శివారులో బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి అక్కడ పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని తాళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసరావు (50) తెల్లవారుజామున గ్రామ శివారులో కాలకృత్యాలు తీర్చుకొనేందుకు బహిర్భూమికి వెళ్లి అక్కడే పొలంలో ఉన్న మోటార్ వద్ద నీరు తీసుకునేందుకు వెళ్లగా అక్కడ ఉన్న మోటర్ వైర్లు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ మేరకు వీఆర్‌వో ఆరుముళ్ళ నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు విజయపురి సౌత్ ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మాచవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్లలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు ఓటు వేయాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు. మండలంలోని పిన్నెల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గడపకూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టి, ప్రజలకు వాస్తవాలను వివరించాలని సూచించారు. మరలా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూతం సుమతి, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నేషైదా, జెడ్పీటీసీ శివాయాదవ్, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద షైదా, అమరావతి బుజ్జి, శివారెడ్డి, నన్నేసా, మోషే పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పట్టణ కన్వీనర్ అన్నారావు తదితరులు



జీబీసీ కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



పిడుగురాళ్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జయంతి వేడుకలలో వైఎస్సార్‌సీపీ నాయకులు



విజయపురిసౌత్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి

గురజాల : దేశంలో సామాజిక న్యాయం నెలకొల్పడంలో మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ పాత్ర కీలకమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కర్రా ప్రగతి అన్నారు. స్థానిక జీబీసీ కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కర్రా చినకోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, ఇజ్రాయేలు, కోట చందు, పి.పిచ్చయ్య, శేఖర్, నాని తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో..

వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, కౌన్సిలర్ కుక్కమూడి అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం వివక్షను జయించిన పోరాట యోధుడు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం రవికుమార్, పేరుపోగు సైదులు, అంకుదూత, మరియబాబు, యేసురత్నం తదితరులున్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సామాజిక వేత్తగా, రాజకీయ వేత్తగా పేరుపొందారన్నారు. బిహార్‌లో వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. భారత పార్లమెంట్‌లో 47 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించటమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారని తెలిపారు. నేటి యువత జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ పట్టణ కన్వీనర్ కాలే మాణిక్యరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు పసుపులేటి ఆనంద్, కొక్కెర శ్రీను, కుక్కమూడి సుందరం, అజ్మీర శారద, కత్తెరపు వాసుదేవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దాదినబోయిన ఏడుకొండలు, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చల్లగుండ్ల స్వామి, జాషువా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కొలారు నరసింహారావు, మరియదాసు, వెంకట్, బాషా, అనిల్, అప్పారావు, జాని, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

భరతజాతి ఆణిముత్యం జగ్జీవన్‌రామ్

రెంటచింతల: భారతజాతి ఆణిముత్యం మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబూ జగ్జీవన్‌రామ్ జీవితాన్ని నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకుని ప్రజలకు స్వచ్ఛమైన సుపరిపాలన అందించాలని కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని స్థానిక మీ సేవా సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆయన సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహోన్నతమైన వ్యక్తిత్వం, నిబద్ధత, అంకిత భావంతో 57 ఏళ్లపాటు రాజకీయ జీవితంలో అనేక సంస్కరణలు చేసి దళితుల సమస్యలపై చివరిశ్వాస వరకు నిరంతరం చట్ట సభల్లో వారి తరపున పోరాడిన చరిత్ర ఆయనదన్నారు. దేశ రక్షణ శాఖ మంత్రిగా పాకిస్తాన్‌తో యుద్ధంలో స్వయంగా పోరాడిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పాలువాయిగేటు మాజీ సర్పంచ్ గొలమారి శ్రీనివాసరెడ్డి, యేచూరి ముత్తేశ్వరరావు, గుర్రం మోహన్‌రెడ్డి, గోగినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ శ్యామూల్ జాన్

విజయపురిసౌత్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి

విజయపురిసౌత్: విజయపురిసౌత్ మానవ సేవ సహాయ సమితి అధ్యక్షుడు పలుకూరి జోసఫ్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోసఫ్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త జగ్జీవన్‌రామ్ భారత పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు. అలాంటి మహనీయుని జయంతిని మనమందరం నిర్వహించుకోవటం ఆనందనీయమన్నారు. దీనికి ముందు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ శ్రవణ్, జేఈ కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పసువేముల సర్పంచ్ దేవదానం, చర్మకార్మికుల ప్రెసిడెంట్ బీర్నిడి కుమార్, సునందన్ రావు, కుమార్, రమేష్, సాగర్, జీవన్, మామిడి కృపా గురవయ్య, భిక్ష, కొండయ్య, మనోహర్ బాబు(బుజ్జి), హెలియ, సన్నీ, కుమార్, బాల కొండయ్య, సుభాష్, రాజు పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్క్, బుర్ర కథ కళాకారుడు వంకాయలపాటి రామదాసు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం విజయపురిసౌత్ అంబేడ్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీర్నిడి నాగేశ్వరరావు, ఉరవకొండ ప్రసాద్, ఆర్ కోటయ్య, మామిడి సామ్యూల్, వంకాయలపాటి చిన్నకోటయ్య, సిద్దల డానియల్, అంకాల కోటయ్య, కిన్నెర నాగయ్య, కటికల రంగయ్య, మందా సామ్యూల్, దేగల శివ సంతోష్, తోడేటి నాని, నేలటూరి మోహన్, చింత ఇజ్రాయేల్, గోన రవితేజ, మేస్త్రి కొండయ్య, పి.కుమార్, ఊరే మధు పాల్గొన్నారు.

కారెంపూడిలో...

కారెంపూడి: స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శుక్రవారం కారెంపూడిలో ఘనంగా నిర్వహించారు. పాత బ్యాంక్ సెంటర్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. అలాగే స్థానిక గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ సమసమాజ స్థాపనకు కృషిచేశారన్నారు. భారత ఉప ప్రధాని పీఠాన్ని అధిరోహించిన తొలి దళితునిగా ఖ్యాతి నార్జించారని, ఆయన వ్యక్తిత్వం భావితరాలకు మార్గదర్శకమని ప్రిన్సిపాల్ వనపాల్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

ఆహార సంపదను సృష్టించిన నేత జగ్జీవన్‌రామ్

పిడుగురాళ్ల: దేశంలో మొట్టమొదటి సారి నీటి విప్లవం ద్వారా ఆహార సమస్యలను పరిష్కరించి, ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి భారత దేశానికి ఆహార సంపదను సృష్టించినటువంటి గొప్ప వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామూల్ జాన్ అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ప్రభుత్వ న్యాయవాది ఏజీబీ డి.దాసు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్‌లు దళితులకు రెండు కళ్లు లాంటివారని అన్నారు. అంబేడ్కర్ ప్రచార సేవా అధ్యక్షులు డి.అబ్రహం మాట్లాడారు. కార్యక్రమానికి కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్ అధ్యక్షత వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, రాజుపాలెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సీహెచ్ నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరి, మీసాల బాబు, పాఠశాల హెచ్ఎం లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి : భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నేతలు పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి చేశారని, ఆయన ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కందుల జాను, కౌన్సిలర్ చాట్ల క్రాంతికుమార్, పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దాచేపల్లి సైదారావు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్లు నాళం శ్రీనివాసరావు, బండ్ల ఏసుపాదం, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సైదా, నాయకులు కొమ్మా కరుణకర్, పరిమి బాబు, జంగాల సింగరయ్యయాదవ్, ముద్ర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గిలో ..



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రజనీకుమారి

దుర్గి: మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజనీకుమారి పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిహార్ రాష్ట్రంలో ఓ కుగ్రామంలో జన్మించి ఉప ప్రధాని, మంత్రిగా పనిచేసి పేద ప్రజల అభివృద్ధికి సేవ చేశారన్నారు. అనేక సంస్కరణలు చేపట్టి దళితులు, కార్మికుల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. నేటి యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర, సీనియర్ అసిస్టెంట్ నిర్మల, వీఆర్‌వోలు టి.జీరయ్య, కోటేశ్వరరావు, రంగారావు, సుజాత, రాజు, ఆఫీసు సబార్డినేట్ తులసి నాయక్, సోమ్లానాయక్ తదితరులున్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు భావితరాలకు ఆదర్శం



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్ఐ, వీఆర్‌వోలు

మాచర్ల రూరల్: స్వాతంత్ర్య ఉద్యమంలో వీర పోరాటం చేయటమే కాకుండా దేశ ఉప ప్రధానిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహానేత బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని ఆర్ఐ నిమ్మల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ఉప ప్రధానిగా కాకుండా కార్మిక, రక్షణ శాఖ మంత్రిగా దేశ సమగ్రతకు కృషి చేశారని ఆయన సేవలు భావితరాలకు ఆదర్శవంతమన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వీఆర్‌వో సంఘం అధ్యక్షుడు ఆరుముళ్ళ నాగేశ్వరరావు, ఏఎస్‌వో వేమూరి ప్రభాకర్‌రావు, రాయసూతల సురేష్, కొమ్ము కిషోర్, వీఆర్‌వోలు అంజి, కటికల శ్రీనివాసరావు, రవి తదితరులున్నారు.



రెంటచింతలలో..



విజయపురిసౌత్ అంబేడ్కర్ సెంటర్‌లో..



దాచేపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దాం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పీఆర్కే

రెంటచింతల: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దామని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతల గ్రామంలో పలు కాలనీలకు చెందిన 50 కుటుంబాలు గురువారం రాత్రి టీడీపీ, జనసేన నుంచి సీఎం జగనన్నకు అండగా వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ప్రభుత్వ విప్ పీఆర్కే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సామాజిక న్యాయం చేసిన ఒకే ఒక్క సీఎం జగన్ మాత్రమేనన్నారు. సామాన్య ప్రజలను చట్ట సభల్లోకి తీసుకువచ్చిన ఘనత మన జగనన్నకే దక్కిందన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందజేస్తూ వారి జీవితాలలో వెలుగులు తీసుకువచ్చిన సీఎం జగన్‌ను కాపాడుకుందామన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని 100 శాతం అమలు చేసి ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్‌కు 2024 మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, కాపు సామాజిక వర్గాలకు చెందిన దేగల అబ్రహాం, ఆదేపు ప్రసాద్, చింతకాయల ప్రసాద్, దేగల యాకోబు, దేగల సురేష్, దేగల దేవదానం, దేగల ఏబు, చటల రమేష్, చటల సాగర్, ఆలేటి జక్రయ్య, దేగల పెద యాకోబు, దాకూరి సంతోష్, నాగేశ్వరరావు, బద్దె శిల్వరాజు, కఠారి వెంకటరామయ్య, దేవర ఏసురత్నం, నెమలికంటి నాగయ్య, ఎస్‌కే ఖాసిం, ఎస్‌కే నన్నేసా, నందకం బ్రహ్మం, శీలం పోతురాజు తదితర కుటుంబాలు సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కొనసాగాలని కోరుతూ టీడీపీ, జనసేన పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, జెట్టిపాలెం మాజీ సర్పంచ్ దావులూరి రమేష్, మాజీ ఎంపీటీసీ ఉమ్మా రామాంజనేయరెడ్డి, దేగల సామ్యేలు, ఏలూరి సత్యం తదితరులున్నారు.

ఎస్సీ జనరల్ సెక్రటరీగా కిషోర్‌కుమార్



కిషోర్ కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: మండలంలోని మండాది గ్రామానికి చెందిన పేరుపోగు కిషోర్‌కుమార్ మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం మాచర్ల క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం అందించి మాట్లాడారు. పార్టీ పదవులు పొందిన వారు కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, మాచర్ల ఎమ్మెల్యేగా తన గెలుపుకు సైనికుల్లా పనిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. తనపై నమ్మకముంచి పార్టీ జనరల్ సెక్రటరీగా నియమించినందుకు కిషోర్‌కుమార్ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచనలేకుండా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండాది సర్పంచ్ శీలం పెద సైదారెడ్డి, ఎంపీటీసీ పేరుపోగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నపరెడ్డి చినమల్లారెడ్డి, రామిరెడ్డి లింగారెడ్డి, రోజర్ల నారాయణ, షేక్ అస్సాన్, తాళ్ళూరి దాసు, దరగొర్ల చిన్న తదితరులున్నారు.

వందశాతం పెన్షన్లు పంపిణీ

వెల్దుర్తి: మండలంలోని 14 పంచాయతీలలో పెన్షన్‌దారులకు వంద శాతం పెన్షన్‌లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేసినట్లు ఎంపీడీవో నరసింహ శుక్రవారం తెలిపారు. మండలంలోని 14 సచివాలయాల పరిధిలోని గ్రామాలకు చెందిన 7175 మంది పెన్షన్‌దారులకు రూ.2,14,46,000 అందజేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిడుగురాళ్ల : కొండమోడు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొండమోడు సబ్ స్టేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఇండస్ట్రియల్ ఏరియా, అంజిరెడ్డి హాస్పటల్, గంగమ్మ గుడి వెనుక వైపు ఏరియా, మిలట్రీ కాలనీ, హైస్కూల్ వెనుక, రసూల్ పేట ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా అధికారులు కోరారు.

ముస్లింలకు అండగా ఉంటాం



దాచేపల్లి : ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొందుగలలో శుక్రవారం ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు. సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి ఎమ్మెల్యే కాసుని సన్మానించారు. అనంతరం షాదీఖానాలోని ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాసు పాల్గొని మాట్లాడుతూ.. ముస్లింలు అత్యధికంగా ఉన్న పొందుగల గ్రామంలో ఈద్గా నిర్మించి వారి చిరకాల కోరిక నేరవేర్చామని, అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇంటి పట్టాలు ఇచ్చామని తెలిపారు. ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్ తండా బుడేసా పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం



జెట్టిపాలెం(రెంటచింతల): జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల(ఏపీ మోడల్ స్కూల్)లో 6వ తరగతి ప్రవేశానికి 2024–25 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 6 తేదీలోపు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తారన్నారు. ఆంగ్లంలో ఉచితంగా విద్యాబోధన జరుగుతుందని ఓసీ, బీసీలు 2012 సెప్టెంబర్ 1 నుంచి 2014 ఆగస్టు 31 మధ్య, ఎస్సీ, ఎస్టీలు 2010 సెప్టెంబర్ 1 నుంచి 2014 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2021–22లో 4వ తరగతి, 2022–23లో 5వ తరగతి చదివి ఉండాలన్నారు. వరుసగా రెండు విద్యాసంవత్సరాల్లో రెగ్యులర్‌గా చదవడంతో పాటు ఐదో తరగతి పూర్తి చేసిన వారికి మాత్రమే ఆరో తరగతిలో ప్రవేశం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 21న ఉదయం 10 గంటల నుంచి 12 వరకు స్థానిక పాఠశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుకు ఓసీ, బీసీలు రూ.150, ఎస్సీ, ఎస్టీలు రూ.75 ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9182958496 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



రాజీనామాలు చేసిన పెదకొదమగుండ్ల వలంటీర్లు



రాజీనామా చేసిన చినగార్లపాడు గ్రామ వలంటీర్లు

కారెంపూడి: కారెంపూడిలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామానికి చెందిన 20 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. అదే విధంగా చినగార్లపాడు గ్రామానికి చెందిన మరో 12 మంది కూడా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డికి గురువారం సాయంత్రం తమ రాజీనామాలను మూకుమ్మడిగా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వలంటీర్ హోదా కంటే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే అంటేనే ఇష్టమని అందుకే వలంటీర్ విధుల నుంచి వైదొలగినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఆర్కే విజయానికి కృషి చేస్తామని వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగాలిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగా నడుస్తామన్నారు.